ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం కోసం, సమాజం కోసం విద్యను ఉపయోగించినప్పుడే చదువుకున్న విద్యకు సార్థకత ఏర్పడుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. ఓటర్ల జాబితా సవరణతో సహా ఇతర నిర్ణయాలను ఏకగ్రీవంగా తీసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపింది.

3. బీజేపీ అధిష్టానం ఈ రోజు 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఇంఛార్జ్ లను ప్రకటించింది. తెలంగాణ ఇంఛార్జ్ గా సునీల్ భన్సల్ ను నియమించారు.

4. కోస్తా ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, చత్తీస్ గఢ్ లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

5. ఆసియా క్రీడల్లో చారిత్రాత్మకంగా సాఫ్ట్ టెన్నిస్ బాల్ విభాగంలో భారత్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

-----------------------------

**PREZ VADODARA**

యువత కృషి వల్ల దేశం 2047 కంటే ముందుగా అబివృద్ధి చెందిన దేశంగా మారుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆశాభావం వ్యక్తం చేశారు. వడోదరలోని మహారాజ షాయాజీరావు యూనివర్సిటీ ఆఫ్ బరోడా 75వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ఈ రోజు ప్రసంగించారు. దేశం కోసం, సమాజం కోసం విద్యను ఉపయోగించినప్పుడే చదువుకున్న విద్యకు సార్థకత ఏర్పడుతుందని ఆమె చెప్పారు.

ప్రతి ఒక్క రంగంలో టెక్నాలజీ పరివర్తన చెందుతుందని నేడు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు బహుళ రంగాల విధానం అవసరమని ఆమె పేర్కొన్నారు.

**బైట్ – రాష్ట్రపతి**

**NSD**

-------------------------

## EC - ELECTORAL REVISION

ఓటర్ల జాబితా సవరణతో సహా అన్ని నిర్ణయాలను ఏకగ్రీవంగా తీసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపింది. గత కొన్ని నెలలుగా దేశ వ్యాప్తంగా అనేక నిర్ణయాలు తీసుకున్నామని, 40 నూతన కార్యక్రమాలు రూపొందించామని ప్రత్యేక సమగ్ర ఓటర్ సర్వేతో సహా అనేక కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఎన్నికల సంస్కరణలో భాగంగా జరుగుతున్నాయని ఎన్నికల సంఘం పేర్కొంది. సాధారణ సంస్థల్లో కూడా ఒక నిర్ణయం తీసుకునే ముందు బేధాభిప్రాయాలు ఉంటాయని తుది నిర్ణయం తీసుకునే ముందు సమగ్ర చర్చలు జరుగుతాయని కమిషన్ తెలిపింది. ఎన్నికల విధానాలపై కమిషన్ లోని ప్రతి ఒక్ అధికారికి సూచనలు సలహాలు చేసే అధికారం ఉందని, ఇటీవల బీహార్, కేరళం, తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాం, వెస్ట్ బెంగాల్ లలో ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించామని సంఘం పేర్కొంది. ఈసీ వెబ్ సైట్ లతో పాటు కమిషన్ డిజిటల్ ప్లాట్ ఫ్లామ్ లు డేటా భద్రతా ప్రోటోకాళ్లతో ఉండడం వల్ల ఎన్నికల సంఘం డేటా సురక్షితమైందని పేర్కొంది.

**NSD**

-------------------------

## BJP- APPOINTEES

28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ ఇంఛార్జ్ లను, కో ఇంఛార్జ్ లను బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఈ రోజు ప్రకటించారు. హర్యానా, చత్తీస్ గఢ్ ఇంఛార్జ్ గా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీని నియమించారు. ఏపీకి ఇంచార్జ్ గా అరవింద్ భదోరియా, తెలంగాణకు సునీల్ భన్సల్ లను నియమించారు. సునీల్ బన్సల్ కు సహాయకులుగా అభయ్ పాటిల్, రేఖ శర్మలను బీజేపీ అధిష్టానం ప్రకటించింది.

**NSD**

-------------------------

**DEFENCE MINISTRY-CONTRACT**

భారత డైనమిక్స్ లిమిటెడ్ బీడీఎల్ తో 810 కోట్ల రూపాయ విలువైన 160 శాటిలైట్ స్మార్ట్ యాంటి ఎయిర్ ఫీల్డ్ ఆయుధాల తయారీ ఒప్పందాన్ని రక్షణ శాఖ కుదుర్చుకుంది. రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో న్యూఢిల్లీలో ఈరోజు ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ శాటిలైట్ ఆయుధాలు 2027-28, 2028-29 సంవత్సరాలలో అందుబాటులోకి వస్తాయి. జాగ్వార్ హాక్ SU30MKI, విమానాల ద్వారా సురక్షితంగా వీటిని ప్రయోగించి శత్రు దేశాల వైమానిక స్థావరాలను నిర్వీర్యం చేయవచ్చు. ఈ ఆయుదాల ద్వారా భారత రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.

**NSD**

--------------------------

**ANDHRA-TRAIN ACCIDENT**

ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా టక్కలి మండలం రావీవలస వద్ద రాజ్యరాణి ఎక్స్ ప్రెస్ రైలు ఢీకొని నలుగురు ఇంటర్ మీడియట్ విద్యార్థులు మరణించారు. ఒకరు గాయపడ్డారు. రైల్వే ట్రాక్ పై విద్యార్థులు నడుస్తు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో గాయపడిన విద్యార్థిని టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పట్ల కేంద్ర పౌర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ద్రిగ్భ్రాంతికి గురయ్యారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**NSD**

--------------------------

**DAY IMD WEATHER**

కోస్తా ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, చత్తీస్ గఢ్ లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, బీహార్ లతో పాటు కర్ణాటకలలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

**AYUSH-9th POSHAN MAAH**

మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా ఇని స్టిట్యూట్ అధ్వర్యంలో 9వ రాష్ట్రీయ పోషణ మహ్ 2026 ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. వివిధ ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకర అహార పద్ధతులు, అవసరమైన ప్రోటిన్ అహారం ద్వారా  తీసుకోవడం ఇతివృత్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆహార ఎంపిక, పోషణతో కూడిన ఆహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని నిర్ణయించారు.

**NSD**

--------------------------

**CRUDE OIL**

అంతర్జాతీయ క్రూడాయిల్ ధరలు ఈరోజు పెరిగినప్పటికి రెండు వారాల కనిష్ఠంలోనే ఇంకా కొనసాగుతున్నాయి. సరఫరా మెరుగు పడడంతో మార్కెట్ లో ధర కనిష్ఠ స్థాయిలో ఉంది. బ్రెంట్ క్రూడాయిల్ ధర ఒక శాతం అధికంగా ట్రేడ్ అయి 100 డాలర్ల వద్ద నిలిచింది.

**NSD**

--------------------------

**JAISHANKAR-GLOBAL-SOUTH-COUNTRIES**

న్యూయార్క్ లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సభ ఉన్నత స్థాయి సమావేశాల సందర్భంగా నిర్వహించిన 'గ్లోబల్ సౌత్' ప్రతినిధుల సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సవాళ్లు, వాతావరణ మార్పుల ప్రభావాలు, అంతర్జాతీయ వ్యవస్థ ఎదుర్కొంటున్న ఒత్తిళ్లను అధిగమించడానికి గ్లోబల్ సౌత్ దేశాల మధ్య విస్తృత సహకారం అవసరమని అన్నారు. సరఫరా వ్యవస్థలలో అడ్డంకులు, ఆర్థిక సవాళ్లు, కనెక్టివిటీ సమస్యలను సమిష్టిగా ఎదుర్కోవాలని సూచించారు.

ఈ సమావేశంలో భాగంగా జరిగిన 'ఇండియా - సెల్యాక్' విదేశాంగ మంత్రుల సమావేశంలో మాట్లాడిన డాక్టర్ జైశంకర్... లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల కూటమితో భారత్‌కు ఉన్న ఆర్థిక, అభివృద్ధి భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం భారత్, సెల్యాక్ దేశాల మధ్య వార్షిక వాణిజ్యం 50 బిలియన్ అమెరికన్ డాలర్ల మార్కును దాటిందని వెల్లడించారు.

**NSD**

--------------------------

**NADDA - AYUSHMAN BHARAT**

ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన దేశ వ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. ఈ పథకం ప్రారంభమై 8 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, దేశంలోని కుటుంబాలకు నాణ్యమైన వైద్యం, ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని చేపట్టామని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన ఈ ఆరోగ్య బీమా పథకం 60 కోట్లకు పైగా ప్రజలకు రక్షణ కల్పిస్తోందని నడ్డా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టితో కూడిన మార్గదర్శకత్వంలో, అందరికీ అందుబాటులో ఉండే, చౌకైన, సమగ్రమైన ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఏ ఒక్క పౌరుడూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా, ప్రతి ఒక్కరూ నాణ్యమైన వైద్య సేవలను పొందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని నడ్డా తెలిపారు.

**NSD**

--------------------------

**NIRMALA SITHARAMAN**

పన్నుల వ్యవస్థ కాగిత రహిత, వ్యక్తిగత విధానాల నుండి డేటా, డిజిటల్ ఆధారిత వ్యవస్థలుగా వేగంగా మార్పు చెందుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. న్యూఢిల్లీలో ప్రారంభమైన 'బ్రిక్స్ పన్నుల విభాగాల అధిపతుల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫేస్‌లెస్ అసెస్‌మెంట్, ప్రీ-ఫిల్డ్ ఐటీ రిటర్న్లు, రియల్ టైమ్ ఇన్‌వాయిస్ ఆథెంటికేషన్, AI ఆధారిత పన్ను చెల్లింపుదారుల సహాయక వ్యవస్థల్లో

భారత్ సాధించిన విజయాలు బ్రిక్స్ భాగస్వామ్య దేశాలలో ఆసక్తిని రేకెత్తించాయని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం బ్రిక్స్ పన్నుల విభాగం ప్రధానంగా సాంకేతికత, పరిపాలన, ప్రజలు అనే మూడు అంశాలపై దృష్టి సారించిందని వివరించారు.

**NSD**

--------------------------

**PREZ-WISHES**

ఆసియా క్రీడాల్లో 49 కిలోల  వెయిట్ లిఫ్టింగ్ మహిళల విభాగంలో రజత పతకాన్ని సాధించిన మీరాబాయి చానుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపారు. 28 సంవత్సరాల తర్వాత వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో చాను ఘనత సాధించిందని సామాజిక మాధ్యమం ద్వారా ముర్ము తెలిపారు. ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్ వెల్త్ క్రీడలలో ఇతర ప్రపంచ ఛాంపియన్ షిప్ లలో చాను ప్రయాణం యువతకు అథ్లెటిక్స్ విభాగంలో ఒక స్ఫూర్తిదాయకంగా ఉందని అన్నారు. పురుషుల సింగిల్స్ సాఫ్ట్ టెన్నిస్ విబాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్న జైమీనాకు కుడా రాష్ట్రపతి శుబాకాంక్షలు తెలిపారు. ఈ విబాగంలో భారత్ మొట్టమొదటి సారి చారిత్రాత్మక ప్రతిభ కనబరిచిందన్నారు.

**NSD**

--------------------------

**PM - JAY MEENA**

మొట్టమొదటి సారి సాఫ్ట్ టెన్నిస్ బాల్ విభాగంలో భారత్ విజయాన్ని అందించిన జైమీనాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. దేశంలో ఈ క్రీడకు ఒక నూతన అధ్యాయాన్ని జైమీనా సృష్టించారని సామాజిక మాధ్యమం ద్వారా మోదీ తెలిపారు.

**NSD**

--------------------------

**ASIAN GAMES- BADMINTON**

ఆసియా క్రీడల్లో భాగంగా జపాన్ లో జరుగుతున్న పురుషుల బ్యాడ్మింటన్ పోటీల్లో భాగంగా చైనాను 3-1 తేడాతో భారత్ ఓడించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఆసియా క్రీడల పతకాల

పట్టికలో భారత్ ఒక బంగారు 5 రజతం, 6 కాంస్య పతకాలతో మొత్తం 12 పతకాలు సాధించింది.

**NSD**

-------------------------

**SANJIO:HC EP-I 23-09-2026**

**ANDHRA-TRAIN ACCIDENT**

In Andhra Pradesh, four Intermediate students were killed and another was injured after they were hit by the Rajya Rani Express near Ravivalasa in Tekkali mandal of Srikakulam district today. The students were reportedly walking along the railway track when the accident occurred. The injured person has been shifted to Tekkali hospital for treatment.

Union Civil Aviation Minister K. Ram Mohan Naidu expressed deep shock over the incident. He enquired about the accident with railway and revenue officials and conveyed his condolences to the families of the deceased. He also directed the officials to ensure better medical treatment for the injured person.

**<><>Allu Murali,**

**VIJAYWADA, MAIL, 1612**

**SANJIO EP-I 23-09-2026**

**DEFENCE MINISTRY-CONTRACT**

The Defence Ministry has signed a contract of over 810 crore rupees with Bharat Dynamics Limited (BDL) for the procurement of 160 Satellite Smart Anti Airfield Weapons (SAT-SAAW) along with associated equipment for Indian Air Force (IAF). The contract was signed in the presence of Defence Secretary Rajesh Kumar Singh in New Delhi today. The delivery of SAT-SAAW is scheduled between 2027-2028 and 2028-2029.

SAT-SAAW is an air-to-ground precision guided glide bomb which can

be launched from platforms like Jaguar, Hawk and Su-30 MKI, and has the capability to neutralise enemy airfields from a long stand-off range. Indigenously designed and developed by DRDO, the system will have an indigenous content of 60 per cent along with indigenisation of sub-systems like Initial Measurement Unit, Long Impact Delay Fuse and Twin Store Carrier to further boost self-reliance in defence.

The Defence Ministry said that its induction will enhance the operational capability of IAF to continue their unhindered operations and strengthen defence preparedness of the country.

**<<<>>> PRIYA/1745**

**SANJIO EP-1 23.09.2026**

**BJP- APPOINTEES**

BJP President Nitin Nabin has appointed the party's in-charges and co-in charges for all 36 states and union territories. Former Union Minister Smriti Irani has been appointed BJP in-charge for Chhattisgarh and Haryana, while Harish Dwivedi will oversee Bihar. Vinay Sahasrabuddhe has been given the charge of Delhi while Jamyang Tsering Namgyal and Darshanaben Jardosh have been named as co-in-charges. Vinod Tawde has been appointed Uttar Pradesh in-charge, with Jagdish Patel, Medha Kulkarni, Pardeep Varma and Anant Ojha named as co-in-charges.

Ram Madhav has been given charge of Tamil Nadu and Uttarakhand, while Tarun Chugh will oversee Gujarat. Satish Poonia has been appointed in-charge of Jammu and Kashmir and Punjab. Anil Antony will handle Goa and Nagaland.

**<><>PRIYA/ 1614**

**SANJIO EP-II**
**23.09.26**

**ASIAN GAMES- BADMINTON**

India's men's badminton team settled for the bronze medal after a 3-1 defeat to China in the semi-final in Aichi, Japan today.

Indian player Lakshya Sen lost the opening match 21-16, 21-18 to Shi Yuqi before Satwiksairaj Rankireddy and Chirag Shetty levelled the tie with a 21-11, 22-20 win over reigning world champions Liang Wei Keng and Wang Chang.

Ayush Shetty then lost 21-19, 21-13 to defending Asian Games champion Li Shifeng, while Hariharan Amsakarunan and MR Arjun went down fighting 21-16, 17-21, 21-9 to China's He Ji Ting and Liu Yi in the fourth match.

The bronze medal takes India's overall tally to 12 medals - 1 gold, 5 silver and 6 bronze.

**<><><>**

**VIKAS/NET/1717**

**SANJIO EP-I 23-09-2026**

**PREZ-WISHES**

President Droupadi Murmu has congratulated Mirabai Chanu on winning the Silver Medal in the Women's 49 kg Weightlifting event at the Asian Games. In a social media post, the President said that Ms Chanu's achievement brings the country a weightlifting medal at the Asian Games after 28 years. She added that with medals at several prestigious international tournaments including the Olympics, Asian Games, Commonwealth Games and World Championships, Ms Chanu's journey stands as an inspiration to the younger generation of athletes.

The President also extended best wishes to Jay Meena on securing the Bronze Medal in Men's Singles Soft Tennis event at the Asian Games 2026. The President said that this historic performance has earned India its first-ever medal in this discipline at the Games. She added that this achievement will inspire young athletes to pursue the sport and aim higher. The President wished that he continues to achieve greater success and bring glory to the nation.

**<><>PRIYA/ADITYA/1620HRS**

**SANJIO EP-I 23-09-2026**

**AYUSH-9th POSHAN MAAH**

The Morarji Desai National Institute of Yoga (MDNIY) organised the inaugural programme of the 9th Rashtriya Poshan Maah 2026 to highlight the importance of dietary diversity, healthy eating practices and adequate protein intake. Organised under the aegis of the Ministry of Women and Child Development of the Government, the programme focused on informed dietary choices and adequate nutrition.

As part of the month-long observance, the institute will organise a series of awareness, educational and outreach activities, including a nutrition quiz, poster-making competition, nutrition awareness programme for school children, and a community outreach programme on maternal nutrition and Pradhan Mantri Matru Vandana Yojana. The observance will conclude with a Valedictory Programme on 8 of next month, featuring a poster exhibition, recognition of participants and an awareness session on Ayurvedic nutrition and healthy dietary practices.

**<><><>ABHINAV/ PRIYA / 1657**

**BISHAL DP-I 23.09.2026**

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red color alert for heavy to very heavy rainfall conditions over Telangana, Chhattisgarh, Coastal Andhra Pradesh and Odisha during the day. Arunachal Pradesh, Assam, Meghalaya, Bihar and Interior Karnataka will experience heavy rainfall today. Similar conditions are also going to prevail over Jharkhand, Keralam, Mahe, Konkan, Goa, Maharashtra, West Bengal and Sikkim. The Weather Department has also predicted thunderstorms accompanied with lightning and gusty winds over Gangetic West Bengal, Andaman and Nicobar Islands till tomorrow.

Meanwhile in Delhi there will be mainly clear sky. The maximum and minimum temperatures in the national capital will hover around 34 degree celsius to 24.8 degree celsius.

**<><>ADITYA/DIPENDRA/1323HRS**

**BISHAL : GOPAL DP-I 23.09.2026**

**PREZ VADODARA**

President Droupadi Murmu expressed confidence that India will become a developed nation even before 2047 through the efforts of the youth. Addressing the 75th convocation ceremony of The Maharaja Sayajirao University of Baroda in Vadodara today, she said that education becomes meaningful only when it is put to use for the nation and society.

**S/B-PRESIDENT**

The President said that technological transformation is taking place in every field today. She added that a multidisciplinary approach is the solution to many of the challenges faced today.

**S/B-PRESIDENT**

She also appreciated the increasing participation of women in various fields, including education.

<><><>**MAYUR SOLANKI/VADODARA/MAIL/1327HRS**

**SANJIO EP-I 23-09-2026**

**PM - JAY MEENA**

Prime Minister Narendra Modi has congratulated Soft Tennis player Jay Meena on winning Bronze in the Men's Individual event and becoming India's first-ever Asian Games medallist in Soft Tennis. In a social media post, Mr Modi stated that his achievement marked a memorable new chapter for the sport in the Country. The Prime Minister said that this medal will inspire many more youngsters to take up Soft Tennis and excel.

**<><> NITIKA/PRIYA/1535**

**SANJIO EP-I**
**23.09.2026**
**CRUDE OIL**

Global crude oil prices rose today but remained near a two-week low as concerns over rising supplies continued to weigh on the market.

Brent crude was trading one per cent higher at 100 US dollars and 19

cents per barrel. West Texas Intermediate crude was trading 0.1 per cent up at 90 US dollars and 61 cents per barrel, at the time of writing this report.

**<><>INTEKHAB/ANKIT/MM/1803**

**SANJIO EP-I 23.09.2026**

**EC - ELECTORAL REVISION**

The Election Commission has said that all the decisions including the Electoral roll revision were taken unanimously. The commision informed that it has taken numerous decisions, introduced around 40 new initiatives and undertaken many electoral reforms including Special Intensive Revision in the recent months across the country. The commision emphasized that difference in views and observations are a normal part of deliberation in any institution and it is a part of the decision-making process before taking a final decision. It said, every officer of the Commission is fully authorized to give his suggestions to the Commission for improving the electoral system. The Commission has recently successfully conducted major elections of Bihar, Kerala, Tamil Nadu, Puducherry, Assam and West Bengal and election-related exercises during this period.

The Election Commission said that all official orders, decisions and administrative directions issued by the Commission carry full legal sanctions and follow established statutory procedures. It highlighted that the Commission's digital platforms, such as ECINet, operate under strict data security protocols to prevent unauthorized tampering and manipulation. The Election Commission said, it is fully committed to executing its constitutional duties with complete integrity.

**<><>DIPENDRA/AKSHIT/1532**

External Affairs Minister Dr S Jaishankar has called for greater cooperation among Global South countries to address rising geopolitical tensions, economic challenges, climate shocks and pressures on the multilateral system. The Minister was addressing the meeting of Global South Countries on the sidelines of the 81st UN General Assembly in New York yesterday. He said Global South countries should work together to address key challenges, including supply chain, finance and connectivity bottlenecks.

**[S/B - JAISHANKAR - 16 SECS]**

Addressing the India-CELAC Foreign Ministers' Meeting during the UN High-Level Week 2026 in New York, the External Affairs Minister called for stronger economic and development partnerships between India and the

Community of Latin American and Caribbean States (CELAC). He said, India-CELAC trade has now crossed 50 billion US dollars annually.

**NIRMALA SITHARAMAN**

Union Finance Minister Nirmala Sitharaman has said tax administrations are moving from paper-based and relationship-dependent processes to data-driven and digitally mediated systems. Addressing the inaugural session of the BRICS Tax Heads meeting in New Delhi today, Ms Sitharaman said that India's experience with faceless assessment, pre-filled returns, real-time invoice authentication and AI-enabled taxpayer assistance has generated interest among BRICS partners. The Minister identified three broad areas emerging from the BRICS tax track this year, which is technology, administration and people.

**NADDA - AYUSHMAN BHARAT**

Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda today said that the Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojna scheme has transformed healthcare access for millions across the country. On the 8th anniversary of the scheme, Mr Nadda said, that the scheme is turning the promise of quality healthcare and financial protection into a reality for families across the country. Nadda also said that the scheme is covering more than half a billion people across the country. In a social media post, he emphasized that the world's largest Health Assurance Scheme has covered more than sixty crore people. The Minister further said that guided by the vision of Prime Minister Narendra Modi, the Government remains steadfast in its commitment to strengthen an accessible, affordable and inclusive healthcare system. He added that the Government is also ensuring that every citizen can access quality healthcare with dignity and without financial hardship.